RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 108 పేజీలు - 08 సోమవారం 16 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

● కొన్ని సభ్యదేశాలు భాగస్వాములుగా ఉండడమే కారణం : విదేశాంగ శాఖ




**తొలి అక్షరం/న్యూఢిల్లీ , మార్చి 15:** ఇరాన్ యుద్ధంపై బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించలేక పోయింది. సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమైంది. కొన్ని సభ్యదేశాలు మిగతా2లో...

## టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఇవాళ గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా పాల్గొన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాలు మిగతా2లో...

## అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

● అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం : ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ మిగతా2లో...




## మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

- ఆరుగురికి పాజిటివ్.. డ్రగ్స్ పార్టీ జరుగుతుండడంతో పకడ్బందిగా ఈగల్ టీం సోదాలు కాల్పులు, మాదక ద్రవ్యాల సరఫరాపై దర్యాప్తు జరుగుతోంది ఈగిల్ అధికారులు ఎంపి మహేష్‌పై సిఎం చంద్రబాబు ఆగ్రహం

## అన్నమయ్య జిల్లాలో దారుణం



**తొలి అక్షరం/అన్నమయ్య జిల్లా/పుంగనూరు,మార్చి 15:** నిన్నటి వరకు ఆ ఇంట్లో నవ్వులు వినిపించాయి.. పిల్లల ఆటలు కనిపించాయి. కానీ, ఆదివారం ఉదయం ఆ తలుపులు తెరుచుకున్నప్పుడు కనిపించిన దృశ్యం మాత్రం గ్రామాన్ని కన్నీళ్లలో ముంచెత్తింది. ఒక చిన్న మిగతా2లో...

## మోగిన ఎన్నికల నగారా

- నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు
- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక



**తొలి అక్షరం/న్యూఢిల్లీ , మార్చి 15:** దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో మిగతా2లో...

## ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !




**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ సర్కార్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దిగొచ్చిన రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మిగతా2లో...



## నేటి నుంచి అసెంబ్లీ

● ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ ● 20న రాష్ట్ర బడ్జెట్

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. మిగతా2లో...

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

- మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






## మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

పూర్తి డీపీఆర్‌ను విడుదల చేయని ప్రభుత్వం

జాగృతి అధ్యక్షురాలు కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం తెలంగాణలో చిన్న మోదీలా ఉందని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన పేరుతో దాని పరివాహక ప్రాంతాల్లోని భూములను ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని కవిత ఆరోపించారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డీపీఆ ర్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని, పూర్తి వివరాలు ఇవ్వక పోవడం వెనుక మోసం ఉందని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు

మిగతా2లో...

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అఫ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు.మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలిసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** మొయినాబాద్ ఫాం హౌస్‌లోని డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం ఈగిల్ అధికారులు బృందం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫాం హౌస్‌లో మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలతో పాటు పెద్ద మొత్తంలో మద్యంతో పార్టీని జరుపుకుంటున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో పోలీసు బృందం ఫామ్‌హౌస్ ఆవరణను చుట్టుముట్టామని, ఒక మహిళతో సహా 11 మంది వ్యక్తులు మద్యం, మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలను సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. పోలీసులు లోపలికి వెళుతున్న క్రమంలో తుపాకీ కాల్పులు జరిగాయన, పోలీస్‌లు కాల్పులు ఆపాలని హెచ్చరించడంతో కాల్పులు ఆగిపోయాయని తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఒక వ్యక్తి చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉండటం కనిపించిందని, వెంటనే ఆయుధంతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, మరొక వ్యక్తి చేతిలో ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు పట్టుకుని ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో తుపాకి పట్టుకున్న వ్యక్తి నమిత్ శర్మ, ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు పట్టుకున్న సిల్వేరి శరత్ కుమార్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. వారి నుండి పాయింట్ 32 క్యాలిబర్ రివాల్వర్ (జర్మనీలో తయారు చేయబడింది) తో పాటు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం తుపాకీ కాల్పుల అవశేషాల నమూనాలను కూడా సేకరించినట్లు చెప్పారు. సోదాల సమయంలో, నిందితుడు సిల్వరి శరత్ కుమార్ నుండి 0.26 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మాదకద్రవ్యాన్ని కౌశిక్ రవి ద్వారా సేకరించినట్లు అతను అంగీకరించినట్లు చెప్పారు. నిందితుల్లో 11 మంది వ్యక్తులకు మాదకద్రవ్యాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఫామ్‌హౌస్ నుంచి భారీ మొత్తంలో మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు. **ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు. **ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్‌కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.**కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్** గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం) గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# కేరళ ఎన్నికలకు సీపీఐ(ఎం) సిద్ధం

## 56మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు

**తొలి అక్షరం/తిరువనంతపురం మార్చి 15:** కేరళలో అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్)కు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తొలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. తాను పోటీ చేస్తున్న 81 స్థానాల్లో (ఆరుగురు స్వతంత్రులు సహా), సీపీఐ(ఎం) 56 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను నిలబెట్టింది. ఈ నిర్ణయం వారిపై పార్టీ విశ్వాసాన్ని, తన శాసనసభ్యులపై ప్రజల్లో అభిమానం ఉందనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. 2021లో 10 మంది మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించగా, ఈ ఎన్నికల్లో 12 మందికి అవకాశం కల్పించింది.**ధర్మదం నుంచే విజయన్ పోటీ** ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూర్ జిల్లాలోని ధర్మదం స్థానం నుంచి పోటీ చేస్తారు. సీఎంతో పాటు, ఎల్‌డిఎఫ్‌కు చెందిన తొమ్మిది మంది మంత్రులు బరిలో దిగారు. జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు సీనియర్ నాయకులు, కొందరు కొత్త వారు ఉన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, ఇతర సీనియర్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎర్నాకులం, పాలక్కడ్ సహా ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను తరువాత ప్రకటిస్తారు.**బరిలో సీనియర్ నాయకులు,**




**సిట్టింగ్ మంత్రులు** సిహెచ్ కున్హంబు, కెకె శైలజ, సి రవీంద్రనాథ్ వంటి సీనియర్ నాయకులు బరిలో ఉన్నారు. వి శివన్‌కుట్టి, వీణా జార్జ్, టిఎన్ వాసవన్ వంటి పలువురు సిట్టింగ్ మంత్రులు పోటీ చేస్తున్నారు. గతసారి మట్టన్నూర్ నుంచి రికార్డు స్థాయిలో 65,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన కెకె శైలజ ఇప్పుడు పెరవూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. మాజీ మంత్రి ఎంఎం మణి, స్పీకర్ ఎఎన్ షంసీర్ జాబితాలో లేరు. కెకె జయచంద్రన్ మణి స్థానం నుంచి పోటీ చేస్తుండగా, షంసీర్ స్థానంలో తలస్సేరిలో కారాయి రాజన్ పోటీ చేస్తున్నారు. తాలిపరంబా స్థానంలో మహిళా అసోసియేషన్ నాయకురాలు పి కె శ్యామల తన భర్త, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ స్థానంలో పోటీ చేస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న కొల్లం ఎమ్మెల్యే, నటుడు ఎం ముకేశ్ స్థానంలో ఎస్ జయమోహన్ బరిలో దిగుతున్నారు.**త్రిముఖ పోటీ స్థానాల్లో సిట్టింగ్‌లు** ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ మధ్య త్రిముఖ పోటీ జరగనున్న నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) తన సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దింపింది. వట్టియూర్కావులో సీపీఐ(ఎం) అభ్యర్థిగా వికె ప్రశాంత్, నేమోమ్ నుంచి వి శివన్‌కుట్టి పోటీ చేస్తారు. మట్టన్నూర్‌లో, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ బరిలోకి దిగనున్నారు. సీపీఐ(ఎం) మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థులు, సీనియర్ నాయకులు ఈ జాబితాలో ఉన్నారు. కెటి జలీల్, ప్రస్తుత క్రీడలు, వక్ఫ్ మంత్రి వి అబ్దుల్ రహిమాన్, కొల్లంలో సుజిత్ విజయన్ తదితరులు పోటీ చేస్తున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలోని 140 సీట్లలో 99 స్థానాలను ఎల్‌డీఎఫ్ గెలుచుకుని తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దానికంటే ఎనిమిది సీట్లు ఎక్కువగా గెలుచుకోవడమే కాకుండా, దాని ఓట్ల వాటాను 43.5 శాతం నుంచి 45.43 శాతానికి పెంచుకుంది.ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) 41 సీట్లు గెలుచుకుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.

# వచ్చే ఐదురోజులు మోస్తరు వర్షాలు..

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:** ఉత్తరప్రదేశ్ నుంచి దక్షిణ ఒడిశా వరకు కొనసాగిన ద్రోణి బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ప్రకటనలో తెలిపిం ది. దీంతో రాష్ట్రంలో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావశం ఉన్నదని వెల్లడించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు తెలిపింది.సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదా ద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, రా జన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసినట్టు పేర్కొన్నది.



# బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధంలో భాగస్వాములైనందునే బ్రిక్స్ ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోయిందని విదేశాంగశాఖ తెలిపింది. అయినప్పటికీ సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతామని చెప్పింది. 'కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిలో భాగస్వాములుగా ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఘర్షణపై అవి ఒక ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోతున్నాయి.బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న దేశంగా షెర్పా ఛానల్ ద్వారా సభ్య దేశాలతో భారత్ చర్చలు జరుపుతోంది' అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం విలేకరులకు తెలియజేశారు. యుద్ధంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు బ్రిక్స్‌లో అదనపు సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ నెల 12న బ్రిక్స్ షెర్పా సమావేశం వర్చువల్‌గా జరిగినప్పటికీ వేర్వేరు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్న కారణంగా సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ప్రస్తుత ఘర్షణపై సంయుక్త ప్రకటనను విడుదల చేయలేకపోయింది.

# టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

# అన్నమయ్య జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

అజాగ్రత్త పచ్చని కుటుంబాన్ని క్షణాల్లో మృత్యువు ఒడిలోకి నెట్టేసింది. అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. త్యాగరాజు వీధికి చెందిన మురళి తన ద్విచక్ర వాహనానికి ఇటీవల ఇంజిన్ బోర్ చేయించాడు. బండి సెట్ కావాలంటే రాత్రంతా స్టార్ట్‌లో ఉంచాలని మెకానిక్ చెప్పడంతో ఇంట్లోనే స్టార్ట్ చేసి ఉంచాడు. కుటుంబ సభ్యులతో కలిసి తలుపులు మూసుకుని నిద్రపోయాడు. ఆ చిన్న నిర్ణయం ఆ కుటుంబానికి తిరిగిరాని దుఃఖాన్ని మిగిల్చింది. రాత్రంతా బండి నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ విషవాయువు వారి ప్రాణాలను బలితీసుకుంది.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు. **నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి** అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 15:**డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం.అలాంటి వారిని రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తాననీ ఆయన హెచ్చరించారు.

# ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో చర్చించినట్టు సమాచారం.తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ క్రమంలో మొత్తం మూడు విడతల్లో కలిపి రైతుల ఖాతాల్లోకి చేరనున్న సుమారు రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమకానున్నాయి.

# మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని, అయితే మూసీ కారణంగా ఇళ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న వారిని మాత్రం ఎందుకు పిలవలేదని ఆమె ప్రశ్నించారు. 2017లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును తిరస్కరించిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అనుమతులు ఇచ్చిందని అన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి





**తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి 15 :** మహిళలు విద్య ఉద్యోగ రంగాలతో పాటు వ్యాపార రంగంలో సైతం రాణించాలని మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ చామకూర ప్రీతి రెడ్డి అన్నారు. పోచారం పరిధిలోని చెరుకు బాలయ్య కన్వెన్షన్ హాల్లో అలంకార్ ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ ఎక్స్పో ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రకరకాల వస్త్రలు, అలంకరణ వస్తువులు, చేనేత దుస్తులు, హోం మేడ్ అలంకరణ సామాగ్రి, వంటి స్టాళ్లను పరిశీలించారు. ఇంటి పనులతో బిజీగా ఉండే మహిళలు ఒకచోటకు చేరి రకరకాల వ్యాపారాలను నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు సైతం మహిళలకు అన్ని రకాలుగా సహకారం అందించి వారు వ్యాపార రంగాల్లో రాణించేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ ఎక్స్పోను ఏర్పాటు చేసిన అలంకార ఫ్యాషన్ నిర్వాకురాలు మౌనిక రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు.

## మండల అధ్యక్షుడు బక్కి అశోక్ పుట్టిన రోజు శుభాకాంక్షలు: కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంగోత్ వినోద్ లోకనాయక్, సింగం అరుణ్,సంఘుని మధు,బొల్ల రంజిత్,, మోతె విక్కి, రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి,పాదరక్షలు వితరణ



**తొలి అక్షరం/రాయచోటి మార్చి 15:**-రామాపురం మండలం కస్తూరిబా హాస్టల్ నందు ఆదివారం పదో తరగతి విద్యార్థులకు లయన్ పి సునీత గారి ఆర్థిక సహకారంతో పాదరక్షలు, మరియు డి శ్రీనివాసులు గారి ఆర్థిక సౌజన్యంతో విద్యా సామాగ్రి పంపిణీ చేశారని తెలిపారు.ఈనెల 16వ తారీకు నుంచి జరగబోయే10 తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకుని పిల్లలకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు మరియు పెన్నులు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో డీసీడసి ఓ సునీత అందించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి తెలియజేశారు.అనంతరం దాత లయన్ పి సునీత మరియు డి శ్రీనివాసులు మాట్లాడుతూ పదవ తరగతి పిల్లలు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్ పి శివారెడ్డి మరియు లయన్ ఆంజనేయ రెడ్డి స్థానిక రామాపురం మండల నాయకులు బసిరెడ్డి పట్టాభి రెడ్డి గోవిందరెడ్డి మల్లికార్జున్ రెడ్డి డి శంకర్ కార్యక్రమనందు ప్రిన్సిపాల్ మేడం జి పుష్పలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌తోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 15:** ముస్లింల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి,బొకేలు అందించి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని తెలుపుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొంటూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం విద్యా,వైద్య, ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లను కల్పించి ముస్లింల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి కృషి చేయడం జరిగిందని,సబ్బండ వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా,మహ్మద్ షబ్బీర్ అలీ,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా,ఎస్డి చాంద్ పాషా, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్,కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ నదీమ్, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 15 :** రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ నేడు జరిగిన ఒక వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కునూరు లక్ష్మి కునూరు రాములు గౌడ్ దంపతుల కుమార్తె నికిత, రోహిత్ గౌడ్ ల వివాహ మహోత్సవానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను దీవించారు

## ఘనంగా కిషన్ కుమార్తె వివాహం - వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ సోనియా నరేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 15 :**పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండలం మైదం చెరువు తండాలో వివాహ వేడుక సందడి నెలకొంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ కిషన్ ఏకైక కుమార్తె సింధు – అనిల్‌ల వివాహ వేడుక సోమవారం వైభవంగా జరిగింది.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం మైదం చెరువు తండా సర్పంచ్ ధరావత్ సోనియా నరేష్ నాయక్ ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిర్ని తండా ఉపసర్పంచ్ సోమన్న నాయక్, మైదం చెరువు తండా కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రవి నాయక్, యువ నాయకులు జాటోత్ నరసింహ నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

- మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు కొడారి చిన్న ఐలయ్య -నాగమణి ల పుత్రిక హర్షిని -మహేష్ ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్, చల్లా రగోత్తం రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా...

- తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 15:** తొర్రూర్ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తో కలిసి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులలో జరుగుతున్న మురికి కాల్వ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేస్తామన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో డ్రైనేజీ,మంచినీటి, సిసి రోడ్డు లాంటి సమస్య లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నల్లపు రాజు, చీకటి రమేష్, అరుణ్ కుమార్, రాజు, వెంకన్న, సాయి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్ల రాజ్యాన్ని ఓడించండి -ఓట్ల రాజ్యాన్ని స్థాపించండి

- మాన్య శ్రీ కాన్సిరాం గారి 92వ జయంతి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 15:** బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త, బహుజనుల హక్కుల కోసం నిరంతరం కొట్లాడిన త్యాగశీలి మాన్యశ్రీ దాదాసాహెబ్ కాన్షిరామ్ గారి 92వ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్కిల్ వద్ద వారి చిత్రపటానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సుంచు మురళి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఐదు శాతం లేని అగ్రవర్ణాలు ఈ దేశ పరిపాలనను వారి చేతుల్లో ఉంటే మేమెంత జనాభా మాకు అంత రాజ్యంలో వాటా కావాలి అని బహుజన ప్రజలను చైతన్యపరిచి దళితులను గిరిజనులను వెనుకబడిన తరగతులను రాజ్యాధికారం వైపు నడిపించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ ఆశయాల నిజమైన సారధి మాన్యశ్రీ కాన్సీరామ్ గారిని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సామాజిక కార్యకర్త సురేష్ బాబు, కార్మిక సంఘ నేత మంగళపల్లి శ్యాంసుందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## కొల్లి రమణారెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి రెండవ తమ్ముడు కొల్లి రమణారెడ్డి, మరణించగా, వారి దశదిన కార్యక్రమం ని హాజరై చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, వారితో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్,మాదటి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి నెక్కొండ గ్రామ 1వ వార్డ్ సభ్యులు మెరుగు విజయ్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ చల్లా పాపిరెడ్డి గరికపాటి కృష్ణ రావు కొనిజెటి బిక్షపతి కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి గుంటూరు భూపాల్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వనం యాకంతం, నంగునూరి భాస్కర్ రావు ఇదునూరి ప్రభాకర్ బత్తుల సుబ్బారెడ్డి వజ్రాల వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి ముప్పా వెంకటేష్ రెడ్డి గుంటూపల్లి ప్రభాకర్ రావు దుగ్గి వెంకటరెడ్డి మూసినా సారయ్య గట్ల వరుణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల శ్రీను సతీమణి పరకాల ఉపేంద్ర వారి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, వారి వెంట తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ , నెక్కొండ మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ రాంనగర్ లోని చిల్డ్రన్స్ మంటెస్సరి స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం వేదికగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు,పాటలు,నాటికలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ స్కూల్ యాజమాన్యం మెరిట్ సాధించిన వారికి బహుమతులు అందజేసింది. పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ అన్యువల్ డే కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు కరస్పాండెంట్ అశోక్ రెడ్డి,ఇన్నోవేటి ఎడ్యుకేషన్స్ సెక్రెటరీ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించినా నాయిని



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్ర శర్మ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకట సత్య మోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిమల్ల శ్రీనివాసాచార్యులు,లలిత గాయత్రి సేవా సహకార సంస్థ నాయకులు చకిలం సుధాకర్ రావు,పంచాంగ సిద్ధాంతకర్త వి. బాలకృష్ణ శర్మ,దశమహావిద్య ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాంగ కర్తలు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ముహూర్తాలు,పండుగల విషయంలో ప్రజల మనోభీష్టాలు నెరవేరేలా పంచాంగాలను సిద్ధం చేయాలని సూచించారు. పండుగల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉండకూడదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారలమ్మ జాతర,బతుకమ్మ పండుగ,దసరా ఉత్సవాలు వంటి పండుగలు అత్యంత ప్రాముఖ్యత కలిగినవని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


## మండల అధ్యక్షుడు బక్కి అశోక్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాల్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నివాళు లర్పించిన సర్పంచ్ విక్రమ్

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 15:** అకాల మరణం చెందిన పబ్బు చంద్రయ్య పర్థివాదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,రాస వెంకటేశం, రవ్వ నర్సింహా, గాలి నర్సింహా, పబ్బు నగేష్,గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి,గోళ్లపల్లి యాదయ్య, చిన్నపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# రక్షకుడే భక్షకుడయ్యాడు










- వైద్య వృత్తికే 'కామ' కళంకం
- వైద్య రంగానికే తలవంపులు..చికిత్స కోసం వెళ్తే చీకటి వేధింపులు
- ఇంజక్షన్ ఇచ్చి యువతితో నీచంగా ప్రవర్తించిన కిలాడి డాక్టర్
- నువ్వు చాలా అందంగా ఉన్నావు అంటూ వికృత వ్యాఖ్యలు
- విచారణ జరిపి కేసు నమోదు చేసిన పోలీసులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),మార్చి15:** వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ప్రవర్తించాడో కిలేడీ డాక్టర్. జ్వరంతో నీరసించి ప్రాణాలను కాపాడుకోవడానికి వచ్చిన ఒక అబల పట్ల కనీస మానవత్వం లేకుండా ప్రవర్తించి, వైద్యుడనే మాటకు అర్థం మార్చేశాడు. వైద్యుడు అంటే దైవంతో సమానం..కానీ ఆ డాక్టర్ మాత్రం మృగంలా మారాడు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో వెలుగుచూసిన ఈ ఘటన సభ్య సమాజాన్ని విస్మయానికి గురిచేసింది. 21 ఏళ్ల యువతి జ్వరంతో విజయలక్ష్మి ఆసుపత్రికి వెళ్తే, డాక్టర్ కిరణ్ కుమార్ ఆమె పట్ల అతి నీచంగా ప్రవర్తించాడు. అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన ఒక మహిళ పట్ల ఓ వైద్యుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన తొర్రూరు పట్టణంలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. **అసలేం జరిగింది?** పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 15 (ఆదివారం) తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో ఒక మహిళ తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం స్థానిక విజయలక్ష్మి ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ కిరణ్ కుమార్, చికిత్స నెపంతో సదరు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. **మృగంలా ప్రవర్తన:** ఇంజక్షన్ వేసిన అనంతరం ఆ యువతిని నువ్వు చాలా అందంగా ఉన్నావు అంటూ వికృత వ్యాఖ్యలు చేశాడు. ఆ సమయంలో భయాందోళనకు గురైన బాధితురాలు విషయం భర్తకు చెప్పలేక ఇంటికి వెళ్లిపోయారు. **వెలుగులోకి వచ్చిన ఘటన:** మధ్యాహ్నం సమయంలో ఆమెకు మళ్లీ జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను పట్టణంలోని సిరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ, జరిగిన దారుణాన్ని ఆమె తన భర్తకు వివరించారు. దీనిపై బాధితురాలి భర్త పోలీసులకు సమాచారం అందించారు. **ఆసుపత్రి వద్దనే ఎఫ్ఐఆర్:** సమాచారం అందుకున్న వెంటనే తొర్రూరు సీఐ, మహిళా ఎస్సై అంజమ్మ సిరి ఆసుపత్రికి చేరుకున్నారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమె నుంచి వాంగ్మూలాన్ని సేకరించారు. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా అక్కడికక్కడే (ఆన్ సైట్) డాక్టర్ కిరణ్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

## చల్లా శ్రీపాల్ రెడ్డి తల్లి వారిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవాషత్తు చల్లా శ్రీపాల్ రెడ్డి తల్లి గారికి వెన్నుముక కీ గాయం కాగా హాస్పిటల్ నుండి డీఛార్జ్ కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, వారితో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్,మాదటి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ పి ఏ సీ ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ చల్లా పాపిరెడ్డి గరికపాటి కృష్ణ రావు, కొనిజెటి బిక్షపతి, కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి గట్ల వరుణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మైదం చెరువు తండాలో పంచాయతీ సిబ్బందికి సన్మానం మరియు శానిటైజర్లు పంపిణీ




**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 15:** తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో 99 రోజుల ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా, పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నేడు మైదం చెరువు తండాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి, వారికి శానిటైజర్లు పంపిణీ చేశారు. అలాగే, డిప్యూటేషన్‌పై విచ్చేసిన పంచాయతీ కార్యదర్శికి గ్రామ నూతన పాలకవర్గం శాలువాతో ఘన స్వాగతం పలికింది. ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల్లో మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలపై నాయకులు వివరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నూతన పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## నరసింహులపేటలో ఎల్ఈడీ వెలుగులు నింపిన కాంగ్రెస్ వార్డు సభ్యురాలు షేక్ హసీనా

**మాట నిలబెట్టుకున్న ప్రజాప్రతినిధి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మారుతినగర్ సమస్య పరిష్కారం.**

**తక్షణ స్పందన: 6వ వార్డు సభ్యురాలు షేక్ హసీనా చొరవతో వెలిగిన నూతన ఎల్ఈడీ బల్బులు.**

**అభివృద్ధి బాటలో కాంగ్రెస్: కాలనీ అభివృద్ధియే ధ్యేయమని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొడతాం**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ , మార్చి 15:** నర్సింహులపేట మండల కేంద్రంలోని మారుతినగర్ (6వ వార్డు) ఇప్పుడు నూతన కాంతిని సంతరించుకుంది. గత కొంతకాలంగా విద్యుత్ బల్బులు వెలగక, చీకటిలో మగ్గుతున్న కాలనీ వాసుల కష్టాలను స్థానిక వార్డు సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన షేక్ హసీనా తక్షణమే పరిష్కరించారు. ప్రజా సమస్యలపై ఆమె చూపిన చొరవతో వార్డు మొత్తం ఇప్పుడు విద్యుత్ వెలుగులతో విరాజిల్లుతోంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున 6వ వార్డు నుండి పోటీ చేసి, ప్రజల అఖండ మద్దతుతో షేక్ హసీనా గెలుపొందారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, వార్డులోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆమె శ్రీకారం చుట్టారు. మారుతినగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు ఆమె దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి, యుద్ధ ప్రాతిపదికన నూతన ఎల్ఈడీ బల్బులను తెప్పించి, స్తంభాలకు అమర్పించారు. ఈ సందర్భంగా షేక్ హసీనా మాట్లాడుతూ, "మారుతినగర్ ప్రజలు నాపై, కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను. నన్ను గెలిపించినందుకు కృతజ్ఞతగా, వారి సమస్యలను పరిష్కరించడమే నా మొదటి ప్రాధాన్యత. కాలనీ అభివృద్ధి నా లక్ష్యం," అని అన్నారు. ఇదే క్రమంలో రాజకీయ ప్రత్యర్థులపై ఆమె మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ప్రతిపక్షాల ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతుతో తిప్పికొడతామని హెచ్చరించారు.

## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలని సిపిఎం నిరవధిక నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య
- దీక్షా శిబిరం స్థల పరిశీలన



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 15:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని పడకలుగా మార్చి బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే నిరువదిక నిరాహార దీక్షలో మండల పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. సోమవారం నుండి నిర్వహించే నిరవధిక నిరాహార దీక్షల స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతంలో అనేకమంది పేదలకు వైద్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు దుర్భర పరిస్థితిలో కనీస సౌకర్యాలు లేకుండా వెలవెలబోతుందని పాలకుల చిన్నచూపుకు నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తోందని అన్నారు. వైద్యం సక్రమంగా అందక అనేకమంది దూరప్రాంతాలకు పోయి వైద్యం చేయించుకొని ఆర్థిక భారం మోయాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు పోతున్నవని బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాసుపత్రికి నిధులు కేటాయించి నూతన భవన నిర్మించాలని నిర్వహించబోయే నిరవధిక నిరాహార దీక్షలో అన్ని వర్గాల ప్రజలు రాజకీయాల కతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్,కందుల హనుమంతు, గొరిగెసోములు,గాదె నరేందర్,నాగటి ఉపేందర్, వేముల సైదులు,మునికుంట్ల లెనిన్,శానగొండ రాము,కూనూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ...

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా,పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు,తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్,మయూరి సింగ్,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ...ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది అంటారు.మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది.మహిళలు ఆర్థికంగా,సామాజికంగా,విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది.ఈ ఆలోచనతోనే నేడు తెలంగాణలో మన ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళల సంక్షేమానికి ప్రత్యేక స్థానం ఇచ్చారని,మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రయాణం మాత్రమే కాకుండా తమ ఆత్మగౌరవాన్ని కూడా పెంచుకుంటున్నారని,పెరిగిన గ్యాస్ ధరల భారాన్ని తగ్గించేందుకు అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు అన్నారు.అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని,మన ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదు,మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ,వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు,సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం వారికి కొత్త అవకాశాలను కల్పిస్తోంది.అలాగే వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తోంది.మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనదని,అందుకే ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నారు. క్యాన్సర్,డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.విద్య,ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతోంది.మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుంది,కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుంది.ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం మన ప్రభుత్వం కట్టుబడి ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.







## రామన్నపేట నియోజకవర్గం సాధించుకుందాం కదలిరండి...




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 15:** 1952 నుండి 2008 వరకు కొనసాగింది...డీలిమిటేషన్లో నకరేకల్ లో కలపడం జరిగింది.. పునర్విభజనలో భాగంగా రామన్నపేట నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉంది. కావున మనందరం కలిసి మన మండలం తరపున అన్ని గ్రామాల నుండి తరలి పోరాడి నియోజకవర్గాన్ని సాధించుకుందాం.. నియోజకవర్గ సాధన పార్టీలకు సంబంధించినది ,వ్యక్తులకు సంబంధించినది కాదు, మన మండల అభివృద్ధి కోసం ముందుకు వెళదాం.. ప్రతి ఒక్కరం పాల్గొందాం మన రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించుకుందాం అన్ని రకాల ఆఫీసులు, సౌకర్యాలు కలిగిన మండలం మనది..అందరూ ఆహ్వానితులే కదలిరండి... రామన్నపేట ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి...రామన్నపేట హాస్పిటల్ ను 100 పడకలగా మార్చి అన్ని రకాల డాక్టర్లను అందుబాటులో ఉంచాలి..ఇట్లు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి.

## ఉద్యోగ విరమణ కార్యక్రమాలు పాల్గొన్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 15:** శకుంతల ఫంక్షన్ హాల్ లోనీ సామంతపురి మురళి ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారిని సన్మానించి వారిని ఉద్దేశించి మాట్లాడిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# "ఆకలి విలువ నేర్పేది రంజాన్ ఉపవాసమే" : తన్వీర్ ఫాతిమా

**భక్తిపారవశ్యంతో 25వ రోజుకు చేరిన ముస్లిం సోదరుల పవిత్ర దీక్షలు**

**సహరీ, ఇఫ్తార్‌లతో ఆధ్యాత్మిక సాగు.. మసీదుల్లో తరావీహ్**

**నమాజులతో ప్రత్యేక ప్రార్థనలు**

**జకాత్, ఫిత్రా ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న ముస్లిం సమాజం**

**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 15:** పవిత్రత, క్రమశిక్షణ, ఆత్మపరిశుద్ధికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటూ ముస్లిం సమాజంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పుతోంది. ముస్లిం సోదరులు ఎంతో నియమ నిష్ఠలతో ఆచరిస్తున్న ఉపవాస దీక్షలు నేటికి 25వ రోజుకు చేరుకోవడంతో మసీదులు, ఇళ్లలో ఆధ్యాత్మిక కాంతి మరింత విరాజిల్లుతోంది. సూర్యోదయానికి ముందే 'సహరీ' ఆహారం స్వీకరించి, రోజంతా నీటి చుక్క కూడా తాగకుండా ఉపవాసం కొనసాగించడం ద్వారా శరీర నియంత్రణతో పాటు మనస్సును కూడా పవిత్రం చేసుకోవాలనే సందేశాన్ని ఈ పవిత్ర మాసం అందిస్తోంది.సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం 'ఇఫ్తార్' విందులతో ఉపవాసాన్ని విరమిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ప్రార్థనలు నిర్వహించడం ఈ మాసానికి ప్రత్యేకత. మసీదుల వద్ద ప్రతిరోజూ సామూహిక ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తూ పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తున్నారు. ఉపవాసం కేవలం ఆకలి తట్టుకోవడం మాత్రమే కాకుండా చెడు ఆలోచనలు, చెడు పనులకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని బోధించే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తున్నారు.రాత్రివేళల్లో మసీదులలో నిర్వహించే 'తరావీహ్' నమాజులతో భక్తి వాతావరణం మరింత పెరుగుతోంది. ఖురాన్ పఠనాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ భగవంతుని కృప కోసం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేస్తున్నారు. ఇదే సమయంలో సమాజంలో ఉన్న పేదలను ఆదుకోవడంలో కూడా ముస్లిం సమాజం ముందంజలో నిలుస్తోంది. తమ సంపాదనలో కొంత భాగాన్ని 'జకాత్' మరియు 'ఫిత్రా' రూపంలో నిరుపేదలకు అందిస్తూ మానవతా విలువలను చాటుతున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సమాజానికి చెందిన తన్వీర్ ఫాతిమా మాట్లాడుతూ రంజాన్ మాస విశిష్టతను వివరించారు. "గత 25 రోజులుగా కొనసాగుతున్న ఈ ఉపవాస దీక్షలు మనలోని ఆత్మను పరిశుద్ధం చేస్తున్నాయి. ఉపవాసం అంటే కేవలం ఆహారం మానేయడం కాదు. చెడు ఆలోచనలు, చెడు పనులకు దూరంగా ఉండి భగవంతుని స్మరణలో గడపడం. ఆకలి బాధ ఎలా ఉంటుందో స్వయంగా అనుభవించినప్పుడు మాత్రమే తోటి మనిషి బాధ అర్థమవుతుంది. అందుకే రంజాన్ మనలో మానవతా భావాలను పెంపొందిస్తుంది" అని ఆమె పేర్కొన్నారు.ఇంకా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం మనకు సహనం, ఓర్పు, పరస్పర ప్రేమ, సేవాభావం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని చెప్పారు. ఈ పవిత్ర మాసంలో నేర్చుకున్న మంచి విలువలను కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా జీవితాంతం పాటించినప్పుడే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయని తన్వీర్ ఫాతిమా పిలుపునిచ్చారు.



## కార్మికుల సేవలు అభినందనీయం




**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 15:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా దంతాలపల్లి పంచాయతీ పరిశుద్ధ్యపు కార్మికులను ఘనంగా అభినందించారు గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను సర్పంచ్ బాలాజీ శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య భద్రతే తమ ప్రధానిత్యాన్ని తెలిపారు పంచాయతీ కార్యదర్శి వెంకన్న ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొని కార్మికుల సేవలను కొనియాడారు

# బైక్ వెనుక చంద్రబాబు ఫోటో బోర్డు... రిపోర్టర్ కంటికి చిక్కిన ఆసక్తికర దృశ్యం

- **రద్దీ రహదారిపై అందరి దృష్టిని ఆకర్షించిన బైక్**
- **అభిమానాన్ని వినూత్నంగా వ్యక్తం చేసిన వాహనదారుడు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 15:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని రద్దీ రహదారిపై ఓ ఆసక్తికర దృశ్యం రిపోర్టర్ కంటికి చిక్కింది. సాధారణంగా వాహనాలపై చిన్న స్టిక్కర్లు లేదా గుర్తులు కనిపిస్తుంటాయి. అయితే ఒక బైక్ వెనుక భాగంలో ప్రముఖ నాయకుడు చంద్రబాబు నాయుడు ఫోటోతో కూడిన చిన్న బోర్డు అమర్చడం అక్కడి ప్రజల దృష్టిని ఆకర్షించింది.నగరంలోని రద్దీ ట్రాఫిక్ మధ్య ప్రయాణిస్తున్న ఈ బైక్ వెనుక భాగంలో చంద్రబాబు నాయుడు ఫోటోతో కూడిన బోర్డు స్పష్టంగా కనిపించింది. రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు కూడా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. తమ అభిమాన నాయకుడిపై ఉన్న అభిమానాన్ని ఈ విధంగా వ్యక్తం చేయడం ప్రత్యేకంగా కనిపించింది. ఇటీవల కొంతమంది అభిమానులు తమకు ఇష్టమైన నాయకుల ఫోటోలు, గుర్తులు వాహనాలపై అమర్చడం ద్వారా అభిమానాన్ని తెలియజేస్తున్నారు. అయితే రహదారులపై సంచరించే వాహనాలపై ఇలాంటి బోర్డులు అమర్చడం సరైందా అనే అంశంపై కూడా కొంతమంది చర్చించుకుంటున్నారు. ఏదేమైనా నగర రద్దీ మధ్యలో ప్రయాణిస్తున్న ఈ బైక్ వెనుక కనిపించిన చంద్రబాబు ఫోటో బోర్డు అక్కడి వారిలో ఆసక్తి రేకెత్తించడంతో పాటు రిపోర్టర్ కంటికి కూడా చిక్కింది.

# గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం

- **20 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం ..**

**తొలి అక్షరం/కరకగూడెం, మార్చి 15 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పద్మాపురం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే ఈ భవన పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ నూతన భవనం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడానికి, ప్రజలకు అవసరమైన సేవలను త్వరగా అందించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మాజీ సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి తిరుపతయ్య, , పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, ఉపసర్పంచ్ పఠాన్ యాకూబ్, కరకగూడెం సర్పంచ్ పోలెబోయిన సుజాత, మండల నాయకులు, కార్యకర్తలు,రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మన శంకర్ అన్న ఆదర్శప్రాయుడు

- **మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**
- **ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ దంపతులకు**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** మన ఎమ్మెల్యే శంకర్ అన్న ఆదర్శ ప్రాయుడు అని, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతిగా అందరి అభివృద్ధికీ కృషి చేస్తారని కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినోత్సవం సందర్భంగా వారి స్వగృహం లో ఆయన ను కలిసిన మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు.



# పారిశుధ్య కార్మికుల సేవలకు ఘన సత్కారం

**• పీపీఈ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్ పోలేబోయిన సుజాత, ఉప సర్పంచ్ బుడగం రాము..**



**తొలి అక్షరం/కరకగూడెం, మార్చి 15:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కరకగూడెం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోలేబోయిన సుజాత, ఉప సర్పంచ్ బుడగం రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం కష్టపడి పనిచేస్తున్న కార్మికులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత ప్రేరణ కలిగిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు వై. రామకృష్ణ రెడ్డి, గొగ్గలి నర్సయ్య, నాయకులు బైరిశెట్టి చిరంజీవి, ముంజల సాయిబాబా, జలగం వెంకన్న, రావుల కనకయ్య, బాతిని మురళి, కొంపల్లి ఉదయ్ తదితరులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సన్మానాలు వద్దు.. మా హక్కులు మాకు ముద్దు: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య

**పారిశుద్ధ్య కార్మికుల పొట్ట కొడుతూ సన్మానాలతో మభ్యపెడుతున్న ప్రభుత్వం.**

**కుటుంబాన్ని పోషించలేని వేతనాలు.. ఉద్యోగ భద్రత లేని జీవితాలు.**

**మార్చి 17న జరిగే 'చలో అసెంబ్లీ'ని చేయాలని పిలుపు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 15:** గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం మరియు పాలకవర్గాలు అనుసరిస్తున్న తీరుపై తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సి ఐ టి యు ) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కేవలం సన్మానాలతో కాలక్షేపం చేయడం సరికాదని హితవు పలికారు.**అక్కరకు రాని సన్మానాలు – ఆకలి తీరని వేతనాలు** నాడు నేడు అనే తేడా లేకుండా, కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించినప్పుడల్లా ప్రభుత్వం సన్మాన కార్యక్రమాలను తెరపైకి తెస్తోందని ఎల్లయ్య విమర్శించారు. "సన్మానం చేయగానే కార్మికులు సంకలు గుద్దుకుంటారని పాలకులు భ్రమపడుతున్నారు. కానీ ఆ సన్మానాలు ఆకలి తీర్చవు, కుటుంబాలను పోషించవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇన్సూరెన్స్ లేని, ఉద్యోగ భద్రత లేని జీవితాలను కార్మికులు వెళ్లదీస్తున్నారని, కనీసం ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.**రాజకీయ చదరంగంలో కార్మికులు పావులా?** ఒక ముఖ్యమంత్రి 30 రోజుల ప్రణాళిక అంటే, మరొకరు 99 రోజుల ప్రణాళిక అంటున్నారని, కానీ క్షేత్రస్థాయిలో కార్మికుల బతుకులు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 17న నిర్వహించ తలపెట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నీరుగార్చడానికే ప్రభుత్వం హడావుడిగా సన్మాన కార్యక్రమాలను చేపడుతోందని, ఇది కార్మికులను మభ్యపెట్టే కుట్ర అని ధ్వజమెత్తారు. కొన్ని పంచాయతీల్లో మాత్రమే వేతనాలు చెల్లించి, మెజారిటీ ప్రాంతాల్లో బకాయిలు ఉంచడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.**మార్చి 17 'చలో అసెంబ్లీ'కి పిలుపు** మాయ మాటలతో కడుపు నిండదని, గల్లీ నాయకుల గల్లిబెల్లి కథలను నమ్మవద్దని పారిశుద్ధ్య కార్మికులకు ఎల్లయ్య పిలుపునిచ్చారు. న్యాయమైన హక్కుల సాధన కోసం, పెండింగ్ వేతనాల విడుదల కోసం మరియు ఉద్యోగ భద్రత కోసం జరగబోయే 'చలో అసెంబ్లీ' పోరాటంలో జిల్లాలోని కార్మికులందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# మేడిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం: దంపతులు మృతి....



**తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి 15:** కారు అదుపుతప్పి బైక్ ను ఢీకొట్టడంతో దంపతులు మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....గోదావరిఖని చెందిన మర్రి ప్రశాంత్(35),శ్రావణి (33),కుమారుడు సహస్రన్ (10)తో కలిసి హైదరాబాద్ లోని రాంనగర్ లో నివసిస్తున్నారు.మర్రి ప్రశాంత్ మెడికల్ రిప్రజెంటేటివ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం మేడిపల్లిలోని చుట్టాల ఇంటికి వస్తుండగా స్పార్క్ హాస్పిటల్ దగ్గరలో వెనుక నుండి వచ్చిన కారు అదుపుతప్పి వీరు ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మర్రి ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందగా, భార్య శ్రావణి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది.వారి కుమారుడు సహస్రన్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కారు నడిపిన వ్యక్తి రామయ్య సర్వే ఆఫ్ ఇండియా సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు.అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హమాలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం: మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో తెలంగాణ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హమాలీ మహా గర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు.కార్యక్రమానికి ముందు హమాలీలు అంబేద్కర్ జంక్షన్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు.ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి హయగ్రీవాచారి మైదానం వరకు చేరుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కార్మికుడు తన కష్టంతో సంపాదించే ఏకైక వ్యక్తి అని పేర్కొన్నారు.సమాజం అభివృద్ధి చెందడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. హమాలీల సమస్యలను తప్పకుండా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని, ప్రజా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు.హమాలీల సంక్షేమం కోసం తన వంతు సహాయంగా సీడీఎఫ్ నిధుల ద్వారా రూ.20 లక్షలు విడుదల చేస్తానని ప్రకటించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ... హనుమకొండ కేంద్రంలో హమాలీల కోసం భూమి కేటాయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.హమాలీలు రక్తాన్ని చెమటగా మార్చి కష్టాన్ని ఇష్టంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారని, ఇంత పెద్ద స్థాయిలో ఒక వేదికపై చేరి తమ సమస్యలను చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు. హమాలీలకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కొద్దిపాటి ఆలస్యం జరిగినప్పటికీ తప్పకుండా ఆ హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాల్లో పనిచేసే హమాలీలకు కూర్చునేందుకు కూడా స్థలం లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి హమాలీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పని చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.రచయిత మిట్టపల్లి సురేందర్,గాయకులు చుక్క రామ్ నర్సయ్య,హమాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం,ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,కార్మికులు,ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో హమాలీలు పాల్గొన్నారు.

# నిమ్మల ప్రభాకర్ కుటుంబానికి బిఆర్ఎస్ నేత నల్లమోతు సిద్ధార్థ భరోసా



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/మార్చి 15:** మాడ్గులపల్లి మండలం, తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల ప్రభాకర్ (33) అకాల మరణం చెందడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రభాకర్ భౌతిక కాయాన్ని సందర్శించిన సిద్ధార్థ, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభాకర్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థతో పాటు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ చంటి పార్వతమ్మ, కత్తి కనకారెడ్డి, గడ్డం శ్యాం, వల్లేపు వీరన్న, రమణ రెడ్డి, కేసాని చంటి, బిక్షం రెడ్డి, బొప్పని శ్రీను, రాచూరి రవి, సతీష్, మంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో వెనకడుగు వేసేది లేదు

**దశలవారీగా అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు**

**10 ఏళ్లలో జరగని అభివృద్ధి రెండు సంవత్సరాల్లో పూర్తి**

**రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన..**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో ఎలాంటి వెనకడుగు ఉండదని, ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, అదే దిశగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కూడా సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.ఆదివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా 58వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మరియు మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు.9వ డివిజన్‌లోని కాకతీయ లైన్ ప్రాంతంలో రూ.1.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 10వ డివిజన్‌లో అలంకార్ జంక్షన్ ఆవరణలో రూ.29.50 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.2 కోట్లకు పైగా నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను తాము రెండు సంవత్సరాల్లోనే వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటికి తక్షణ పరిష్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ సమానంగా అందుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తమ లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే స్థానిక ప్రజల సహకారం కూడా అవసరమని, ప్రజలు సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఎమ్మెల్యేకు స్థానికులు సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,58 వ డివిజన్ అధ్యక్షులు కరాబు రాజేశ్వరరావు, గిన్నారపు సంగీత్ కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు,కాలనీ వాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ శాసన సభ్యులకు శుభాకాంక్షలు

**వీర్లపల్లి శంకరన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో గౌరవ షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకరన్న కి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ చేయించడం జరిగినది. శంకరన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధిని కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో భాగం కావాలని అప్పటి గ్రామ పంచాయతీ పనులకి ఇప్పటి గ్రామ పంచాయతీ పనులకి అభివృద్ధిలో తేడా చూపాలని సూచించారు.సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ ఎం పీ టి సి శేఖర్ ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాజు, మౌనిక రమేష్ సీనియర్ నాయకులు శ్రీను, మంగులాల్, రూప్ల, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ సాలరీస్ యాక్ట్ ప్రకారం జీతాలు.. లేకపోతే తీవ్ర ఆందోళనలు

**• ఉపాధ్యాయులకు తగిన జీతాలు చెల్లించాలి:**

**ఏఐఎంఎస్సి వ్యవస్థాపకుడు .ఎం.డి. ఖాజా**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** భారతదేశంలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ ఎంప్లాయిస్ (రెగ్యులేషన్ అఫ్ సాలరీస్) యాక్ట్, 1993 (యాక్ట్ నంబర్ 12 శీట 1993) ప్రకారం జీతాలు చెల్లించడం తప్పనిసరి అని అల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ (ఏఐఎంఎస్సి) వ్యవస్థాపకులు ఎం.డి. ఖాజా తెలిపారు.ప్రస్తుతం అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు చాలా తక్కువ వేతనాలు ఇచ్చి, యాక్ట్ నెంబర్ 12 శీట 1993 మరియు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న యాజమాన్యాల వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కృషికి తగిన గౌరవం ఇవ్వకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ దోపిడీ చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.వెంటనే యాక్ట్ అమలు చేయాలిఅందువల్ల భారతదేశంలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు యాక్ట్ నెంబర్ 12 శీట 1993 ప్రకారం ఉపాధ్యాయులకు తగిన జీతాలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే అలాంటి యాజమాన్యాలపై ఉపాధ్యాయ సంఘాలు కలిసి దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు, నిరసనలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు

**• పార్టీలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్‌లు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పలువురు సర్పంచ్‌లు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, దేవుని బండ తండా సర్పంచ్ శీను నాయక్, వెంకమ్మగూడ సర్పంచ్ అశోక్ తదితరులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన ఉత్సవాలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** శంకరన్న జిందాబాద్.. జై జై శంకరన్న.. అన్న నినాదాలతో షాద్ నగర్ పట్టణ కూడలి మార్మోగింది.. నేతలు, కార్యకర్తల ఉత్సాహం మిన్నంటింది.. జననేతగా, తమ ఘననేతగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను భావించే నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి పట్టణ కూడలిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే వాహనం మీద ఎక్కి అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. నేతలు, కార్యకర్తలే తన బలమని ప్రజల దీవెనలు ఉన్నంతకాలం అందరికీ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, రఘు, చెంది తిరుపతిరెడ్డి, మాధవులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తా...

**• తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్.**

**• మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన తొర్రూరు మండల గ్రామీణ వైద్యుల సంఘం.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 15:** తొర్రూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్లవేళలా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంతోపాటు పట్టణ ప్రజల సమస్యలలో తమ్ముడిలా వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని మీరు చేసిన సూచనలను మీ సమస్యను కూడా ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి చెప్పి ప్రభుత్వం దృష్టికి చేరవేసేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, కోశాధికారి గద్దల వెంకటేష్, సభ్యులు మహంకాళి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు ఐమాస్ట్ కాంతులు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఉమ్మడి కొందుర్గు, చౌదరిగుడా మండలాలకు 5కోట్ల 36లక్షలు విలువగల ఐమాస్ట్ లైట్లు**

**గంగన్నగూడ గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి15:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా గంగన్నగూడ గ్రామంలో ఐమాస్ట్ లైట్లను ప్రారంభించినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం ఉమ్మడి కొందుర్గు, చౌదరిగూడ మండలాల పరిధిలో రూ. 5 కోట్ల 36 లక్షల భారీ నిధులతో ఏర్పాటు చేయనున్న ఐమాస్ట్ లైట్ల పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి కొందుర్గు మండలం ప్రగతి కాంతులతో విరజిల్లుతోందని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా నిధుల మంజూరు జరుగుతోందని ఆయన వివరించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో గంగన్నగూడ సమస్యలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో రూ. 1.24 కోట్ల వ్యయంతో శాశ్వత బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని, అలాగే రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. వీటితో పాటు మరో రూ. 30 లక్షల విలువైన అభివృద్ధి పనుల మంజూరు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. **గంగన్నగూడ లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు** కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో ఐమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే కు సర్పంచ్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు. ఐమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవాల అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల నేతలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే ను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, నేతలు, గ్రామస్తుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. గ్రామస్తులు సహితం ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వం, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు చెందు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొందుర్గు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోపాల్ రెడ్డి, హనుమంతు, నరసింహులు, బాలరాజు, రాములు, కృష్ణయ్య, ఉపేంద్ర, సుధాకర్ రెడ్డి, పార్టీ నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# NO LPG SHORTAGE

# DONT PANIC

- Supply is Seamless Despite Global Tensions
- FLDI President PV Rao
- Stop Spreading Rumors
- Oil Companies Working 24/7 to Fuel Kitchens

Tholi Akshram/State Representative P. Saidulu,March15:

At present the country is passing through a challenging situation due to the tensions in West Asia and the pressure on global energy supplies. Despite these difficulties, the Government of India, the Ministry of Petroleum and Natural Gas, the Ministry of EIternal Affairs, and the Oil Marketing Companies Indian Oil, BPCL,and HPCL are working round the clock to ensure uninterrupted LPG supply to households across the country. Several proactive measures have been initiated, including diversification of imports, optimization of refinery operations to enhance LPG production, and coordinated diplomatic and logistical efforts to ensure the safe movement of LPG cargo through international shipping routes. These steps are helping maintain stability in the supply chain.However, at the ground level, distributors are facing severe pressure due to panic bookings by consumers. In many areas the number of bookings has suddenly increased, leading to temporary delivery delays even though supplies are being arranged continuously.At such a sensitive time, alarmist or irresponsible statements predicting severe shortages only create unnecessary panic among the public.Such remarks tend to trigger panic buying and hoarding, which further complicates distribution and causes inconvenience to genuine consumers.The country has already witnessed during the COVID period how irresponsible narratives and lack of responsible communication created confusion and cost the nation dearly in terms of public anIiety and the loss of many precious lives. People have not forgotten those eIperiences. Therefore, this is a time for responsibility and restraint. National interest and public confidence must come before political advantage.It would be appropriate for all leaders to avoid statements that may create panic among the people and instead eItend solidarity to the Govern ment, the Ministry of EIternal Affairs, Oil Companies, and the entire distribution network that is working tirelessly to maintain essential supplies. Consumers may also be advised not to panic and to follow the normal refill cycle so that the system remains stable for everyone.




# ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**• విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దు.**

**• పరీక్షా కేంద్రాలకు అర్ధగంట ముందుగానే చేరుకోవాలి.**

**• పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.**



**తొలి అక్షరం/కడప మార్చి 15:-** కడప జిల్లాలో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలను సజావుగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పరీక్షా కేంద్రాలకు కనీసం అర్ధగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 5,960 మంది బాలురు, 7,526 మంది బాలికలు కలిపి మొత్తం 13,486 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి 8,242 మంది బాలురు, 6,003 మంది బాలికలు కలిపి 14,245 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. దీంతో జిల్లాలో మొత్తం రెగ్యులర్ అభ్యర్థుల సంఖ్య 27,731గా ఉంది. అదనంగా ఒకసారి ఫెయిల్ అయిన ప్రైవేట్ అభ్యర్థులు 421 మంది ఉన్నారు.పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 167 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 101 ‘ఏ’ కేటగిరీ కేంద్రాలు, 66 ‘బి’ కేటగిరీ కేంద్రాలు ఉన్నాయి. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు 167 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 167 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు నియమించగా, మాల్ ప్రాక్టీసులను నివారించేందుకు 7 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 30 సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు మొత్తం 1,624 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉంటారు.గత పరీక్షల్లో నమోదైన సంఘటనల ఆధారంగా జిల్లాలో 9 సున్నితమైన పరీక్షా కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత కల్పించారు. ప్రశ్నాపత్రాలు కేంద్రాలకు తరలించే సమయంలో, సమాధాన పత్రాలు తిరిగి తీసుకువెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయనున్నట్లు తెలిపారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు మొత్తం 2,424 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఘటన జరిగినా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## కొంపముంచిన లిప్ లాక్ సీన్స్.. దెబ్బకు స్టార్ హీరోయిన్ ఆశలు గల్లంతు.



సినీ రంగుల ప్రపంచంలో హీరోయిన్లు ఎదుర్కొనే కష్టాల గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ మొదట్లో అవకాశాల ప్రయత్నంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదురవుతుంటాయి. అలాగే ఎంతో శ్రమించినా.. వరుస సినిమాలతో అలరించినప్పటికీ ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం రాదు. అలాగే కెరీర్ మొదట్లో చేసిన పాత్రలు తమ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.అయితే తన కెరీర్ మొదట్లో ఓ హీరోతో లిప్ లాక్ సీన్స్ చేయడంతో తన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తానూబోయే ప్రాజెక్టులలో అలాంటి సీన్స్ చేయకూడదని తన పేరెంట్స్ కండీషన్ పెట్టారని.. తాను అందుకెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ. లిప్ లాక్ సీన్స్, రొమాంటిక్ సన్నివేశాలలో నటించనని చెప్పడంతో ఎన్నో అవకాశాలు కోల్పోయానని అన్నారు. చాలా ఆఫర్స్ కోల్పోవడంతో.. చివరకు తన తల్లిదండ్రులను ఒప్పించానని.. ఆ తర్వాత సినిమాల్లో లిప్ లాక్, రొమాంటిక్ సీన్స్ చేశానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మృణాల్ ఠాకూర్. హిందీలో కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఆమె..ఆ తర్వాత హిందీలో కథానాయికగా మారింది. లవ్ సోనియా సినిమాతో నటిగా మారిన ఆమె.. తర్వాత ధమాకా, జెర్సీ వంటి కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాల్లో నటిస్తుంది.

మృణాల్ ఠాకూర్

## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న దీవానా టీజర్.. చిన్న సినిమాకు ఊహించని రెస్పాన్స్..




తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది.ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.

## అల్లు సినిమాస్ లోపల ఎలా ఉందో చూశారా..?




ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా థియేటర్ వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్‌మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ 'అల్లు సినిమాస్' అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు. అల్లు సినిమాస్ ప్రారంభోత్సవ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ .. 'రెండేళ్లు కష్టపడి 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. 'అల్లు సినిమాస్'ను నిర్మించడానికి మూడు కారణాలున్నాయి. యూవీ వంశీ సూళ్లూరుపేటలో లగ్జరీ థియేటర్‌ను కట్టారు. ఆ థియేటర్లో సినిమాని చూడటానికి పక్క ఊర్ల నుంచి కూడా జనాలు వస్తున్నారు. అది చూసి నాకు కూడా ఓ లగ్జరీ థియేటర్ కట్టాలని అనిపించింది. మిషన్ ఇంపాజిబుల్ 6 కోసం ఓ పెద్ద పారిశ్రామికవేత్త ఐమ్యాక్స్ లార్జ్ స్క్రీన్‌లో టికెట్లు కావాలని, పిల్లలు గోల చేస్తున్నారని, కచ్చితంగా టికెట్లు కావాలని అడిగారు. ఆ టికెట్లు నేను ఆయనకు ఇవ్వడంతో చాలా సంతోషించారు. అంటే పిల్లలు కేవలం సినిమాని చూడకుండా, దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలని అనుకుంటున్నారు. ఆ ఎక్స్‌పీరియెన్స్ కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. అప్పుడు నాకు కొన్ని ఐడియాలు వచ్చాయి. లార్జ్ ఫార్మాట్, కొత్త ఎక్స్‌పీరియెన్స్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు. అలా మా 'అల్లు సినిమాస్' మొదలైంది. సింగిల్ స్క్రీన్లలో వస్తున్న ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు జనాలకు సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా మల్టీ ప్లెక్స్‌లకు వస్తున్నారు. సినిమా కంటే.. సినిమాని ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు జనాలు ఎక్కువగా టే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. డాల్బీలో సినిమా చాలా కొత్తగా కనిపిస్తుంది, వినిపిస్తుంది. డాల్బీలోకి మారిన సినిమా విజువల్ పరంగా, సౌండ్ పరంగా అద్భుతంగా ఉంటుంది. 2024లో మేం డాల్బీని సంప్రదించాం. డాల్బీ సినిమాస్ ఇండియా ప్రతినిధి రాజ్ మాకు ఎంతో సహకరించారు. అమెరికా, జర్మనీ, ఇండియన్ టీం ఇలా అందరం కలిసి ఓ డెబ్బై సార్లు జూమ్ కాల్స్‌లో కలిసి ఉంటాం. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్ లెట్లను బయటకు కనిపించకుండా అమర్చారు. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి మీడియానే జనాల్లోకి తీసుకెళ్లాల'ని అన్నారు.

## చేసింది నాలుగు సినిమాలు అన్నీ అట్టర్ ఫ్లాప్



నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. అయితే కొందరు ఒక్క సినిమాతోనే సెన్సేషన్ కాగా.. మరికొందరు మాత్రం అనుహ్యంగా కనిపించకుండా పోయారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. తర్వాత పత్తా లేకుండా పోయింది.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ప్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ప్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది.ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి. ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి.

## వీకెండ్ స్పెషల్.. ఓటీటీల్లోకి వచ్చేసిన కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లివే



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల థియేటర్లు ప్రేక్షకులు లేక బోసిపోతున్నాయి. పెద్ద సినిమాలు రిలీజ్ కాకపోవడం, చిన్న సినిమాలు వచ్చినా ఆకట్టుకోకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. అయితే వచ్చే వారం విడుదలవుతోన్న పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ పైనే భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో ఈ శుక్ర వారం (మార్చి13) థియేటర్లలో ఎలాంటి సినిమాలు రిలీజవ్వలేదు. అయితే ఓటీటీలో మాత్రం ఆకట్టుకునే సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చేశాయి. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విశ్వక్ సేన్ ఫంకీ, సంతోష్ శోభన్ కపుల్ ఫ్రెండ్లీ సినిమాలు ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తున్నాయి. అలాగే వివిధ భాషలకు చెందిన డబ్బింగ్ సినిమాలు, సిరీస్ లు కూడా ఓటీటీలో అలరిస్తున్నాయి. మరి ఈ వీకెండ్ లో ఏయే ఓటీటీలో ఏయే సినిమా, వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుందో తెలుసుకుందాం రండి.

## నువ్వుంటే నా జతగా సీరియల్ ఆగిపోవడానికి కారణం ఆమెనే.



సాధారణంగా బుల్లితెరపై తెలుగు అమ్మాయిలు, అబ్బాయిలు హీరోహీరోయిన్లుగా కనిపించడం చాలా అరుదు. ఇప్పుడు తమిళం, కన్నడ సెలబ్రెటీలు మాత్రమే తెలుగులో అత్యధికంగా సీరియల్స్ చేస్తున్నారు. అలాంటి వారి పోటీని తట్టుకుని తనకంటూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అర్జున్ కళ్యాణ్. చాలా సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నాడు. ఇటీవల నువ్వుంటే నా జతగా సీరియల్ ద్వారా మరోసారి ప్రేక్షకులను అలరించారు. అయితే మంచి టీఆర్పీ రేటింగ్ ఉన్న సమయంలోనే ఈ సీరియల్ ను ఆపేశారు మేకర్స్. ఇందుకు గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు అర్జున్ కళ్యాణ్. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం, ముఖ్యంగా నువ్వుంటే నా జతగా సీరియల్ లోకి ప్రవేశించడానికి గల కారణాలు, దాని అనుభవాలు, సీరియల్ అకస్మాత్తుగా ముగియడానికి దారితీసిన పరిస్థితుల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తాను మొదట సినిమాలపైనే పూర్తి దృష్టి సారించానని, ఆ క్రమంలో ఆరు, ఏడు టాప్ సీరియల్ ఆఫర్లను తిరస్కరించానని తెలిపారు. తన సినిమా కుషి సరైన రీతిలో విడుదల కాకపోవడం, ప్రమోషన్లు చేసినా ఆదరణ దక్కకపోవడంతో నిరాశ చెందానని చెప్పారు.